జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 11 జూలై 2025 పేజీలు : 10



## వన మహోత్సవంలో ఆయిల్ ఫామ్ మొక్కల నాటింపు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో వన మహోత్సవం సందర్భంగా గురువారం ఆయిల్ ఫామ్ మొక్కల నాటింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.



# పల్లెలు వీడి.. పట్టణాల్లో వాలి

మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రజలు పల్లెలను ఖాళీ చేస్తూ పట్టణాలకు పరుగులు పెడుతున్నారు. దీంతో పట్టణ జనాభా ఏటికేడు  పెరుగుతూ పల్లెల్లో గణనీయంగా తగ్గిపోతోంది. 2011 తర్వాత జనాభా వివరాలు నమోదు కానప్పటికీ.. 2021, 2022 సంవత్సరాలకు సంబంధించి కేంద్ర గణాంక శాఖ విడుదల చేసిన జననాల రేటు ఈ వ్యత్యాసానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2021తో పోలిస్తే 2022తో పట్టణాల్లో జననాల రేటు పెరిగింది. 2025 నాటికి మరింత పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.  ఉమ్మడి జిల్లాలో 2011 లెక్కల ప్రకారం 34,88,809 మంది జనాభా కాగా.. వీరిలో పురుషులు 17,59,772, మహిళలు 17,29,037 మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 28,26,302, పట్టణ ప్రాంతాల్లో 6,62,507 మంది ఉన్నారు. అప్పటి లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతంలో 18.99శాతం జనాభా నివసిస్తున్నారు. 2021లో కరోనా కారణంగా లెక్కలు తీయకపోవడంతో గతంలో పెరిగిన జనాభా ఆధారంగా ఉమ్మడి జిల్లాలో

2

## తడి, పొడి చెత్త వేరు చేయండి, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం





## భూమి పట్టాల కోసం సిపిఐ ఉపవాస దీక్ష

కార్యాలయం ఎదుట సిపిఐ నాయకుల ధర్నా

మండల కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం

## ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతుకు స్థిర ఆదాయం



కొలనుపాకలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం: హాజరైన బీర్ల ఐలయ్య, జంగా రాఘవరెడ్డి, కలెక్టర్ హనుమంతరావు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ప్లాంటేషన్ను ప్రారంభిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

# భూమి పట్టాల కోసం సిపిఐ ఉపవాస దీక్ష

కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

మండల కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి):** నిరుపేదలకు నివేషణ స్థలాలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొలనుపాక గ్రామ శాఖ నాయకులు ఒకరోజు ఉపవాస దీక్ష నిర్వహించింది. ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమాలపై నిరసనగా నిరుపేదలకు పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కొలనుపాకలో గత మూడు నెలలుగా భూ అక్రమాలపై పోరాటం కొనసాగుతున్నట్టు తెలిపారు. సర్వే నంబరు 8లో ఉన్న మూడెకరాల ప్రభుత్వ భూమిని అర్హులకు కేటాయించాలని, ఇందిరామైన్లు తొలగించాలంటూ అనేకసార్లు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట, కలెక్టరేట్ వద్ద ధర్నాలు, టికెటింగ్‌లు నిర్వహించామన్నారు. ఆలేరు నుంచి యాదగిరిగుట్ట ఎమ్మెల్యే ఇంటివరకు పాదయాత్ర కూడా జరిపినట్టు గుర్తు చేశారు. ఈ రోజు ఉదయం దుర్గమ్మ దేవాలయం నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు కాలినడకగా చేరుకున్నారు. దీక్షకు సిపిఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఆయిల్ సత్తయ్య జెండా ఊపి ప్రారంభించగా మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగిన ఈ దీక్షలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, పోతు ప్రవీణ్, చౌడబోయిన పరశురాములు, భవాని, సంపత్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు దీక్ష కొనసాగింది. ఈ దీక్షా శిబిరానికి విచ్చేసిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గౌరవనీయులు బీర్ల ఐలయ్య కార్యక్రమ స్థలానికి చేరుకుని దీక్షకారులను కలిసి సమస్యపై స్పందించారు. లబ్ధిదారులకు తప్పక పట్టాలిస్తానని, న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఁఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆంజనేయులు, జారబుక్షపతి, ఉదయ మాతృ, జానమ్మ, చింతల నీలమ్మ, సరళ, గిరబోయిన సామి, భాగ్యమ్మ, అండాలు, పూలమ్మ, నాగమణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్త వేరు చేయండి, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

ఏడవవార్డు లొ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

7వ వార్డులో అవగాహన కల్పించిన అధికారులు: మహిళా సంఘాల చైతన్యంతో కార్యక్రమం విజయవంతం




**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి):** తడి, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా కాపాడుకున్నవరమాతమని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక మున్సిపల్ శాఖ చురుకుగా పని చేస్తోంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ గారి సూచనలతో ఆలేరు పట్టణంలోని 7వ వార్డులో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్త వేరు చేయాలి, దీనివల్ల పరిసరాలు శుభ్రంగా ఉండి, ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చని అధికార ప్రతినిధులు వివరించారు. పట్టణ ప్రణాళికలు భాగంగా కొత్తగా ఇంటి నంబర్లు కేటాయించిన ఇళ్లకు భువన్ సర్వే చేయడం చేపట్టారు . సీజనల్ వ్యాధులు విస్తరించకుండా చూడటానికి ప్రజల్లో జాగృతి కల్పించారు. ప్రతి ఇంట్లో శుభ్రత పాటించాలి, నీటి నిల్వల వద్ద దోమల ఉత్పత్తి ఆగాలి అన్న సంకల్పంతో అధికారులు, కార్మికులు ప్రజల్లో చైతన్యం తీసుకురావడంపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకొని, ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛత సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన అందుకుంది.

# గురుపౌర్ణమి సందర్భంగా గురువుకి ఘన సన్మానం

ఆచార్యను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి):**ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా శ్రద్ధా పూర్వకంగా గురు వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్బండిరాజుల శంకర్ ఆచార్య ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గురువులు విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే దైవస్వరూపులని భావిస్తూ, విద్య, విలువల బాటలో నడిపిన గురువుకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు సమర్పించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గురువుగారి ఆశీర్వాదం తీసుకుని, తమ జీవిత సాఫల్యంలో వారి పాత్ర అమోఘమని పూర్వ విద్యార్థులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పూజారి కుమారస్వామి గౌడ్, బైరి మహేందర్ గౌడ్, కంతుల శంకర్, దాసి మహేశ్ తదితరులు పాల్గొన్నారు. సన్మానం అనంతరం విద్యార్థులు మరియు పాల్గొన్న అతిథులు ఆచార్యులకు తమ అనుభవాలను పంచుకుని, గురుపట్ల గౌరవభావాన్ని వ్యక్తపరిచారు.

## ఘనంగా మాణికేశ్వరి మాత 92వ పుట్టినరోజు వేడుకలు



**నల్గొండ జులై 10(ప్రజా జ్యోతి)** నల్గొండ పట్టణ పరిధి గంధం వారి గూడెం లోని శ్రీ మాణికేశ్వరి మాత ఆశ్రమంలో మాత 92వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గోపూజ, మహా రుద్రాభిషేకం, రుద్ర హెూమం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి గంగాధర స్వామి, ఆశ్రమ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## హన్సిక ను ఆశీర్వదించిన పసునూరి యుగంధర్ రెడ్డి



**మల్లేపల్లి, జులై 10, (ప్రజాజ్యోతి):** కొండ మల్లెపల్లి పట్టణంలో వస్కుల విజయ వెంకటేష్ దంపతుల కుమార్తె హన్సిక నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమం లో పాల్గొని హన్సిక ను ఆశీర్వదించిన మల్లేపల్లి మాజీ జడ్పీటీసీ సలహాదారులు యుగేందర్ రెడ్డి, వారితో పాటు ఈ కార్యక్రమంలో కొణిదల వెంకటయ్య , ఎలిమినేటి సాయి , పోలిశెట్టి శ్రీను, మస్కల కాశయ్య , ఖాదర్ భాయ్, కొడిదాల శీను వస్కుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా వినయ్ బాధ్యతలు స్వీకరణ

2024 బ్యాచ్‌కు చెందిన వినయ్‌కి తొలి పోస్టింగ్




**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి):** ఆలేరు పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్ ఇన్స్ స్పెక్టర్ గా నక్కా వినయ్ నియమితులయ్యారు. 2024 బ్యాచ్ కు చెందిన ఆయన శిక్షణ ముగించుకుని ప్ర ప్రథమంగా గురువారం మధ్యాహ్నం ఆలేరు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ హెచ్ ఓ ఎం. కొండలరావు మాట్లాడుతూ, వినయ్ ఎస్సైగా ఆలేరు పట్టణంలో ప్రజల రక్షణకు, శాంతి భద్రతల పరిరక్షణకు శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినయ్ తనకు మొదటిసారిగా ఆలేరు పోలీస్స్టేషన్ లొ విధులు నిర్వహించడం సంతోషంగా ఉందని, తన బాధ్యతను కడు సమర్ధంగా నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందేందుకు కృషి చేస్తానని, తనకు అన్ని విధాలుగా ఎస్హెచ్ఓ కొండలరావు సహాయ సహకారాలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాత్రికేయులపై నిర్లక్ష్యం మానాలి ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలి

మండల డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు



**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి):**పత్రికల ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చెబుతూ, సమాజానికి సేవలందిస్తున్న పాత్రికేయులు భద్రత, నివాస హక్కు కోసం పోరాటం చేస్తున్నామని, ఆలేరు మండలంలోని పత్రికా వర్గాలకు ఇళ్ల పట్టాలు ఇచ్చినా, ఇంతవరకూ స్థలాలు చూపించడంలో రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నామని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ కుర్షిత్ పాషా, ప్రధాన కార్యదర్శి కొరుటూరి ఉపేందర్ లు తెలిపారు. గురువారం ఆలేరు రహదారి బంగ్లాలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని, ప్రజల హక్కుల కోసం పని చేస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదని, పాత్రికేయుల అవసరాలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్థానికంగా పనిచేస్తున్న పత్రికా ప్రతినిధులందరికీ ఇళ్ల స్థలాలు, అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి పాత్రికేయులకు న్యాయం చేయాలి అన్నారు. ఇటీవలి కాలంలో పత్రికా విలేకరులపై జరుగుతున్న దాడులు పెరిగిపోతున్నాయని, ఇవి ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారతాయన్నారు. ఇలాంటి దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలి, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశం అనంతరం స్థానిక డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో తోట మల్లయ్య, ముల్లెక్కల రవికుమార్, వంగరి శివకుమార్, చింతకింది వెంకటేష్, మహమ్మద్ జహంగీర్, సిరిగిరి స్వామి, మంచన మల్లేశం, బోడ నరేష్, గుండు మహేందర్, మధు, నరేష్, శ్రవణ్, కొంతము సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా కోలనుపాకలో గురువులకు ఘన సన్మానం

గురువులను, ఊదాలను సన్మానిస్తున్న బిజెపి నాయకులు



**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** గురు పౌర్ణమి పురస్కరించుకొని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆలేరు మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర దేవాలయం మరియు జైన్ మందిరంలోని గురువులకు, వివిధ వృత్తులలో నైపుణ్యం కలిగిన వారిని ఘనంగా సంబంధించిన సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ ఆలయ పూజారులు, జైన్ మతాచార్యులు, ఇతర ప్రజాసేవా వృత్తుల్లో నైపుణ్యం కలిగిన వారిని శాలువా కప్పి, సన్మానిస్తూ వారి సేవలను ప్రశంసించారు. సంస్కృతి, సాంప్రదాయాలను బతికించే ప్రతి గురువు, సేవాధారుడు సమాజానికి ఆదర్శం అని పేర్కొన్నారు. గురువు తత్వానికి సమాజంలో ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, కోలనుపాక గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని మనస్ఫూర్తిగా ఆదరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ భోగ శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, మండల ఉపాధ్యక్షుడు మాసాయిపేట రాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, శేషత్వం అమరేందర్, మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్, మిట్టపల్లి భాస్కర్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు తేరాల శంకర్, సందీప్, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాలపై మున్సిపల్ అధికారుల దాడులు

రెండు దుకాణాలకు రెండు వేల జరిమానా



**నల్గొండ, జూలై 10(ప్రజా జ్యోతి)** నల్గొండ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాలపై గురువారం మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. పట్టణంలోని ఆర్పీ రోడ్ లోని పలు చికెన్ సెంటర్ తో పాటు కిరాణం దుకాణాలలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఆదేశాల మేరకు సహాయపు కమిషనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 120 మైక్రాలకు తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడుతున్న రెండు దుకాణాలకు 2000 చొప్పున జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతం రోజురోజు పర్యావరణాన్ని కలుషితం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాలకు పైబడిన ప్లాస్టిక్ నే వాడాలని సూచించారు. పట్టణంలో అన్ని దుకాణాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రైతు సమాజ నిర్మాణం కోసం సాగే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రదీప్ రెడ్డి గడ్డం శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి మెగా ఆయిల్ ఫాం ప్లాంటేషన్ డ్రైవ్

:దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, జూలై 10,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవ రెడ్డి ఏర్పాటు చేసిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఆయిల్ ఫామ్ మొక్కలను అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి నాటిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సాహిస్తుందని, రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ తెలిపారు.మారుతున్న పరిస్థితులకనుగుణంగా రైతులు వాణిజ్య పంటలను సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.దేవరకొండ నియోజక వర్గంలో ప్రతి సెంటు భూమికి సాగు నీరు అందిస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## జంగా రాఘవరెడ్డి కి ఘన సన్మానం

రాఘవరెడ్డిని ఘనంగా సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** :తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ని ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం ఆలేరు మండలం కొలనుపాక లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి ని ఆలేరు పట్టణంలోని రహదారి భవంతులో కలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆయనకు స్వాగతం పలికారు.సమాజ సేవలో తనదైన ముద్ర వేసిన జంగా రాఘవరెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో సత్కారం చేయడం జరిగింది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ కార్యాచరణ గ్రామీణ రైతు అభ్యున్నతికి దోహదపడుతోందని, ఆయన ప్రజా జీవితంలో అందిస్తున్న సేవలకు మరింత స్థానం కల్పించాలనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల పని సునీత శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కట్టే గుమ్ముల సాగర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెస్ విజయకుమార్, నాగిళ్ల కర్ణాకర్ రెడ్డి, ముదిగొండ శ్రీకాంత్, సంతోష్, అనిల్, కాసుల భాస్కర్, ప్రకాశ్ రెడ్డి, దశరథ, దూసరి మురళి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతుకు స్థిర ఆదాయం



కొలనుపాకలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం: హాజరైన బీర్ల ఐలయ్య, జంగా రాఘవరెడ్డి, కలెక్టర్ హనుమంతరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ప్లాంటేషన్ను ప్రారంభిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య


కార్యక్రమానికి హాజరైన అధికారులు

**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి):** ఆయిల్ ఫామ్ సాగుతారా రైతులకు స్థిర ఆదాయం ఏర్పడుతుందని ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో రైతు నర్రా నారాయణరెడ్డి మరియు సీతారాం రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు ఆదాయాన్ని పెంచే అవకాశవంతమైన పంటగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఈ పంటను పెద్ద ఎత్తున సాగు చేసి, రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. రైతులకు అవగాహన, తోటల నిర్వహణ పద్ధతులపై ప్రత్యేక సూచనలు అధికారులు చేశారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ అధికారులు ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, అంతర పంటలు, అంతర కృషి పద్ధతులు తదితర అంశాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. ఆయిల్ పామ్ పంట సాగులో చీడపీడల బెడద, కోతుల భీతి, ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తక్కువగా ఉంటుందని తెలిపారు. సూక్ష్మ సేద్య పరికరాలపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు ఇలా ఉన్నాయి: ఎస్సీ, ఎస్టి రైతులకు 100, బిసి లకు 90 ఓ సి లకు 80% రాయితీ,అని అధికారులు తెలిపారు. ఈ పంట ద్వారా ఎకరాకు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఆదాయం లభించే అవకాశముందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం నూతన సాగు విధానాలకు అండగా నిలుస్తుంది ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ బి.బాబు, ఆయిల్ ఫెడ్ ఓ ఎస్ డి కిరణ్, స్పెషల్ ఆఫీసర్ తిరుమలేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, ఉద్యానాధికారి సుభాషిణి, డివిజన్ సహాయ సంచాలకులు పద్మావతి, హార్టికల్చర్ అధికారులు ప్రవంతి, స్నేహిత, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ ఈ వివో లు, ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ ఖాజా మొయినుద్దీన్, డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్లు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతకు నిలయాలు దేవాలయాలు



ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**హాలియా, జూలై10( ప్రజా జ్యోతి)** ఆధ్యాత్మికతకు నిలయాలు దేవాలయాలని ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు.గురువారం హాలియా పట్టణంలోని శ్రీ షిరిడి సాయి మందిరంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలలో పాల్గొని సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాలతో ప్రతి ఒక్కరిలో క్రమశిక్షణ అలవరుస్తుందని, దైనందిన జీవితంలో వ్యక్తి నిబద్ధతతో జీవించే అవకాశం ఉంటుందన్నారు.ఆలయానికి విచ్చేసిన గౌరవ అతిధులు ఎమ్మెల్యే జై వీర్ రెడ్డిని,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లను పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి శాలువాలు, మెమెంటో తో సన్మానించారు.గురు పౌర్ణమి వేడుకలలో భాగంగా ఆలయంలో తెల్లవారుజామున కాగడ హారతి 108 కళాశాలలతో బాబాకి కలశాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం కోలాటాలు, డప్పు చప్పులు, వాయిద్యాల నడుమ పట్టణ పురవీధుల్లో సాయి బాబా శోభయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు తేలపోలు శేఖర్, కార్యదర్శి సక్రు నాయక్, కోశాధికారి శివకుమార్, ధర్మకర్త సుబ్బారావు, మిట్టపల్లి వాసులు, వెంపటి శ్రీనివాస్, ఆంగోత్ భగవాన్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, గౌని రాజా రమేష్ యాదవ్, వీరమల్ల శ్రీనివాస్, కాకునూరి చిన నారాయణ, చీదళ్ల లింగయ్య, పూజారులు మనోజ్ పాండే, మురళి, వెంకటాచార్యులు, భీష్మచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తమ్మరలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**కోదాడ టౌన్, జూలై 10 (ప్రజా జ్యోతి):** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర బంద పాలెంలో గల సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు గురువారం శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు,అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, హారతి నివేదన, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ల నియామకం.



**నడిగూడెం, జూలై 10, ప్రజా జ్యోతి:** తెలంగాణలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ టెక్నాలజీ విస్తరణకు అవసరమైన సహాయ, సహకారాలు అందించడానికి తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీ కృష్ణ ఆదిత్య గ ప్రతి జిల్లాకు ఒక అధ్యాపకుడిని, ఒక నాన్ టీచింగ్ స్టాఫ్ ను జిల్లా ఏఐ కో ఆర్డినేటర్స్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా సూర్యాపేట జిల్లాకు నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ కొల్లు శ్రీనివాస్, నెరెడుచర్ల కళాశాల సీనియర్ అసిస్టెంట్ భూక్యా అన్వేష్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, నడిగూడెం కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ అభినందనలు తెలిపారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి.



**లింగయ్య నాగారం జూలై 10 ప్రజా జ్యోతి.** ఈ నెల 14 వ తేదీన తిరుమలగిరి మున్సిపాలిటీ లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు నేటి వరకు 15,000 కోట్ల అభివృద్ధి పనులు చేశారని ముఖ్యమంత్రి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ చేయించడ శాసనసభ్యులు గొప్పతనానికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం పసుపులేటి వెంకట్ రెడ్డి నాతి వీరమల్లు అనంతుల వెంకటయ్య కన్నెబోయిన రాంమూర్తి భయ్య వెంకన్న ముకుందరెడ్డి బొజ్జ బిక్షం పంది శ్రీను సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రెడ్డి దశరథ శ్రీను రామ్ రెడ్డి నాయకులు మల్లెపాక నాగార్జున రామ్మూర్తి చంద్రశేఖర్ వెంకన్న ఉపేందర్ యాదగిరి సైదా తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో అయిల్ ఫామ్ మొక్కల నాటింపు

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి చేతుల మీదుగా మొక్కల నాటింపు

**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో వన మహోత్సవం సందర్భంగా గురువారం ఆయిల్ ఫామ్ మొక్కల నాటింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖలు మరియు తెలంగాణ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ ఫామ్ వంటి లాభదాయక పంటలను కూడా స్వీకరించాలి అని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో రైతులకు భవిష్యత్‌కు ఆదాయ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు.



ఐదు సంవత్సరాల వ్యవధిలో ఒక్కో ఎకరాకు లక్ష రూపాయల ఆదాయం సాధ్యమవుతుంది అని తెలిపారు. రైతులకు నూతన పంటలపై అవగాహన కల్పించాలనీ, విస్తృతంగా ప్రోత్సహించాలనీ పిలుపునిచ్చారు.

# డప్పు కళాకారులకు సౌండ్ బాక్స్ అందజేసిన ఝాన్సీ రాజిరెడ్డి

**తుంగతుర్తి, జూలై 10,(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని వెంపటి గ్రామ ఎస్సీ కాలనీ డప్పు కళాకారులకు దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కామ్రేడ్ దాయం విక్రం రెడ్డి జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి సుమారు రూ.25 వేల విలువ కలిగిన సౌండ్ బాక్స్ ను కాలనీ పెద్దల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ...నాడు దాయం విక్రం రెడ్డి ప్రజా ప్రతినిధిగా గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పరచడమే కాకుండా, ఎస్సీ కొత్త కాలనీ రూపు దాల్చడానికి బీజం వేసి ఈ యొక్క కాలనీ అభివృద్ధికి ఎంతో దోహదం చేశారని అన్నారు. అదే విక్రం రెడ్డి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రాజకీయంలో కొనసాగుతూ తన తాత రాజిరెడ్డి పేరు మీద చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతోమందికి సహాయ సహకారం అందిస్తున్నారని తెలియజేస్తూ ఆ కుటుంబానికి ఎస్సీ



కాలనీ ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసానిస్తూ, అడగగానే డబ్బు కళాకారులకు సౌండ్ బాక్స్ ను అందజేసిన ఝాన్సీ రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి విద్య బుద్ధులు నేర్పాలి

-జిల్లా కోఆర్డినేటర్ ఎర్రం శెట్టి రాంబాబు

**మునగాల జూలై 10 (ప్రజా జ్యోతి):**-మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పిఎస్ లెవెల్ కాంప్లెక్స్ మీటింగ్ (మూడు కాంప్లెక్స్ లను కలిపి) కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కోఆర్డినేటర్ ఎర్రంశెట్టి రాంబాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి ,రెండు తరగతి పిల్లలను ఒక గ్రూపు గాను, మూడు ,నాలుగు ,ఐదు తరగతుల పిల్లలను ఒక గ్రూపు గాను చేసి పిల్లలకు విద్యా ప్రమాణాలను సామర్థ్యాలను పరిపూర్ణంగా నేర్పాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. అదేవిధంగా ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు 100 నెంబర్స్ వరకు గుర్తించడం వాటిని ఉపయోగించి సంఖ్యలను రాయడం చేయగలిగే సామర్థ్యం పిల్లలకు నేర్పించాలని అన్నారు. మూడు, నాలుగు ,ఐదు తరగతుల విద్యార్థులు ధారాళంగా చదవడం ,చూడకుండా రాయడం, చతుర్విధ ప్రక్రియలను చేయగలిగే సామర్థ్యాలను ఆగస్టు 15వ తారీకు వరకు సంపూర్ణంగా ప్రతి విద్యార్థికి వచ్చేలాగా ఉపాధ్యాయులు బోధన చేయాలని తెలియజేశారు. మునగాల మండల విద్యాధికారి పిడతల




వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యాసామర్థ్యాల అంచనాతో విద్యార్థులను గ్రూపులుగా చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలమర్రి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ముకుందాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి మరియు మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంతపురిలో ఇందిరమ్మ ఇళ్ల పనులపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఇళ్ల నిర్మాణ పనుల పై అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

నిర్మాణం వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచనలు



**ఆలేరు, జూలై 10 (ప్రజా జ్యోతి):** ఆలేరు మండలం మంతపురి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. నిర్మాణ పురోగతిని పరిశీలించిన కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఇళ్ల నిర్మాణం ప్రతి గృహానికి గౌరవప్రదంగా మారాలని, ప్రభుత్వ లక్ష్యాన్ని గ్రామస్థాయిలో నెరవేర్చేలా పనిచేయాలని అధికారులు తెలియజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇళ్ల పథకం సద్వినియోగం చేసుకొని గడువు లోపు నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు. నిర్మాణ నాణ్యతపై కూడా అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ తనిఖీలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీవో అనురాధ, హౌసింగ్ ఎ.ఈ. జ్యోతి, గ్రామ ప్రత్యేక అధికారి పి.చైతన్య, పంచాయతీ కార్యదర్శి జి.శ్రీకాంత్ రెడ్డి సహా గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ స్వీపర్ పోస్ట్ కు దరఖాస్తు ఆహ్వానం

**గరిడేపల్లి,జూలై 10(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న స్వీపర్/స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండి,18 నుండి 40 సంవత్సరాలు కలిగిన స్థానికులకు ప్రాముఖ్యత ఉందన్నారు.అర్హత కలిగిన వారు దరఖాస్తు ఫారం,ఏడో తరగతి మార్కులు మెమో/టి సి,ఆధార్ కార్డు,రెసిడెన్షియల్/ నేటివిటీ సర్టిఫికెట్ తీసుకొని 14 జులై 2025 సోమవారం రోజు వరకు స్థానిక కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కి దరఖాస్తు అందజేయాలన్నారు.

## పల్లెలు వీడి.. పట్టణాల్లో వాలి

ప్రస్తుతం 37.72లక్షల మంది ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

పెరుగుదలతో అనర్థాలే..

జనాభా పెరుగుదలతో అనేక అనర్థాలు కలుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నియంత్రించేందుకు కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం చేపట్టిన కుటుంబ నియంత్రణ పద్ధతులు కొంత మేర సఫలీకృతమైంది. పట్టణ ప్రాంతాల్లో జనాభా పెరుగుదలతో వారి నివాసానికి సాగు భూములను ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారు. నల్గొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరి తదితర ప్రాంతాల్లో గత నాలుగేళ్లలో పెరిగిన వేలాది ఇళ్లే జనాభా పెరుగుదలకు నిదర్శనం. ఈ పెరుగుదలతో జీవన ప్రమాణాలు తగ్గిపోయి.. పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నరసింహుల గూడెంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్ష శిబిరం ఏర్పాటు

**మునగాల జులై 10 (ప్రజా జ్యోతి):** రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక నర్సింహులగూడెం గ్రామంలో నిక్షయ్ శివిర్ క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని టీబి నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ వారానికి మించి దగ్గు ,దగ్గినప్పుడు కళ్ళే పడటం, చాతిలో నొప్పి, బరువు తగ్గడం రాత్రిపూట జ్వరం రావడం,ఆకలి ముందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేసి. స్థానిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేపించుకోవాలనీ తెలియజేశారు..క్షయ వ్యాధి సోకిన వారు 6నెలల మందులు వాడట ద్వారా పూర్తిగా నయమవుతుంది దీనినీ నిర్లక్ష్యం చేయడం ద్వారా ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని మరణించవచ్చు.. ముందు జాగ్రత్తగా ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ వ్యాధి శరీరంలో అన్ని అవయవాలకు వ్యాపిస్తుంది.. ముఖ్యంగా వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బిపి షుగర్, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ,వృద్ధుల కు ఈ వ్యాధి త్వరగా సోకుతుంది కాబట్టి పౌష్టికాహార లోపం లేకుండా చూసుకోవాలి. ప్రస్తుతం 14 మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నాము. ఈరోజు వైద్య శిబిరానికి మొత్తం 145మంది పాల్గొన్నారని, జిల్లా కేంద్రం నుండి తీసుకొని వచ్చిన డిజిటల్ ఎక్స్ రే ద్వారా 106మందికి పరీక్షలు చేశామని, 28మంది నుండి



కళ్ళే సేకరించి పరీక్షల కోసం జిల్లా కేంద్రం లాబరేటరికి పంపించామని, 11 మందికి మాత్రలు ఇచ్చామనీ, క్షయ వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం నుండి ఉచితంగా 6 నెలలు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్లు అందిస్తామనీ,ప్రజలు ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో టీబి సూపర్వైజర్ సుభాషిని, జిల్లా టీబీ కోఆర్డినేటర్ బడుగు ప్రసాద్, డి ఈ ఓ మాధవరెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్, ఏఎన్ఎంలు కె పద్మ, చిలువేరు నాగమణి,. గ్రామపంచాయతీ సెక్రటరీ ఉదయ్ కుమార్, ఆశ వర్కర్లు రమణ,జ్యోతి, లక్ష్మి, సుధారాణి విజయలక్ష్మి, గ్రామపంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..

# రవి కి తగిన న్యాయం చేయాలి

కోర్టు పరిధిలో ఉన్న భూమి

అక్రమ రిజిస్ట్రేషన్లు చేయద్దు



**చండూరు జులై 10 ( ప్రజా జ్యోతి):** చండూరు మండలం కస్తాల గ్రామం లోని 619, 618 కస్తాల గ్రామ శివారులో ఉన్న భూమి అబ్బరబోయిన రవి సన్నాఫ్ మల్లయ్య ఇతను గత పది సంవత్సరాల నుండి వాళ్ల చిన్న నాన్న అయినా అబ్బరబోయిన వెంకటేశ్వర్లకు అతని కుమారుడు అబ్బర బోయిన రమేష్, కోడలు అబ్బర బోయిన సంధ్య పాలు వారి భాగాలు జాయింట్ పట్టాలు ఉన్నాయి. అతని కి తెలియకుండా అబ్బరబోయిన వెంకటేశ్వర్లు తన కుమారుడు భూమి ని అమ్మి ఆ భూమికి తగిన దారులు తీసుకోకుండా దొంగ చాటుగా పట్టా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. దీనికి కాను కొంత మంది మండల స్థాయి లీడర్ వాళ్లకు కృషి చేస్తున్నారు. కానీ నా గ్రామంలో పెద్ద మనుషులు తగాదా పూర్తికాక ముందుకే భూమి ఎలా అమ్ముకుంటారు. సొంత గ్రామస్తులను వదిలి పక్క గ్రామస్తులు పరిష్కరించేలా చూడాలని పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే భూమి తగాదాలు జరుగుతుండగా కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ తీసుకోవడం జరిగినది. చండూర్ ఎమ్మార్వో ఆఫీసులో ఇంజక్షన్ ఆర్డర్ పేపర్లు అందజేయడం జరిగినది. కోర్టు ఆధీనంలో ఉన్న భూమి ని తమకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేయడం ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమాలను తుంగలదొక్కి చేతులు తడుపుకుని కోర్టు ఆధీనంలో ఉన్న పనులను చేయుటకు ప్రయత్నిస్తున్నారు. దయచేసి అధికారులకు సమస్యలను పరిష్కరించి గ్రామ పెద్దల సలా సూచనలతో పనులు చేయగలరని అబ్బర బోయిన రవి అనే రైతు తెలియజేస్తున్నాడు.

# చండూర్ తాసిల్దార్ ఆఫీస్‌లో ముడుపులు ముట్టనిదే ఏ పని జరగట్లే

**చండూరు జులై 10 (ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా చండూరు మండల తాసిల్దార్ ఆఫీస్ లో ఉన్న తాసిల్దార్ ఆఫీసులో అవకతవకలపై ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ కట్ట బిక్షం గురువారం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. అప్పుడు ఉన్న తాసిల్దార్ దశరథ నాయక్ ఆధ్వర్యంలో కసాల గ్రామ రెవెన్యూ శివారులో 13 బి ఫామ్ ప్రకారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ యొక్క 647 660 సర్వే నెంబర్లు శేఓని బావి లబ్ధిదారులు దాదాపుగా 9 మంది రైతులు కాస్తూ కబ్జా కలిగి ఉన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్ లో పటాలు పొందడానికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఈ యొక్క దరఖాస్తు పై అధికారులు సర్వే చేయడం జరిగింది.సర్వే చేసిన సమయంలో వారికి రసీదులు ఇవ్వడం జరిగింది. కానీ ప్రస్తుతం జరగట్లేదు.ఈ యొక్క భూమి గురించి వాళ్ళ వారసులు మరల దరఖాస్తు పెట్టుకున్నారు. మళ్ళీ భూభారతిలో ఆధారాలతో సహా దరఖాస్తు చేసుకున్నారు. భూభారతిలో దరఖాస్తు పెట్టిన కూడా ఇంతవరకు



నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా దానికి సంబంధించిన వివరాలు అధికారులకు అందజేశారు అయినా కానీ భూ పరిష్కారాలు కావడం లేదు.మరణించిన వ్యక్తుల పేరుపై ఉన్న భూములను వారి యొక్క భార్యలపై చేయడానికి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారు అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతున్నది డబ్బులు ఇవ్వందే తాసిల్దార్ ఆఫీసులో ఎలాంటి పని జరగట్లేదు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు కుటుంబ యజమాని దృవీకరణ పత్రాలకు ఆఫీసు చుట్టూ తిరిగినా గాని ముడుపులు ముట్టందే ఫైలు ముందుకు సాగట్లేదు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## రాజీవ్ స్టేడియం పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మిర్యాలగూడ, జూలై 10, (ప్రజాజ్యోతి) :** మిర్యాలగూడపట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి స్థలాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. గత కొన్నేళ్ల క్రితం కోటి రూపాయల వ్యయంతో వాకింగ్ ట్రాక్ నిర్మించాలని మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం ఆమోదించారు. అయితే పనులు చేపట్టడంలో కాలయాపన జరిగింది. దీంతో ట్రాక్ ఏర్పాటు చేయాలని అనేక వినతులు వచ్చిన నేపథ్యంలో స్టేడియాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పనులు చేపట్టేందుకు మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అక్బర్ ఆలీ, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఎఇ నవీన్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పుస్తకాలు పంపిణీ

హెచ్ఐవి బాధిత 50 మంది విద్యార్థులకు కస్తూరి మరియు బూసిరెడ్డి ఫౌండేషన్ ల సాహకారం

నేస్తం సొసైటీ అధ్యక్షులు కె వెంకన్న



**నల్గొండ జులై 10(ప్రజా జ్యోతి)** నల్లగొండ పట్టణ కేంద్రంలోని నేస్తం సొసైటీ కార్యాలయంలో హెచ్ఐవి బాధిత విద్యార్థులుకు కస్తూరి ఫౌండేషన్ మరియు బూసిరెడ్డి ఫౌండేషన్ ల సాహకారంతో 50 మంది వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,నోటు బుక్స్, డిక్షనరీస్ జామెంట్రీ బాక్స్, రబ్బర్లు ఇప్పించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బూసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగ రెడ్డి మరియు కస్తూరి ఫౌండేషన్ జిల్లా బాధ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నేస్తం సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు సంస్థ అధ్యక్షులు కె. వెంకన్న మాట్లాడుతూ.. విద్యార్థులకు దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు అందులో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి నేస్తం సొసైటీ ప్రధాన కార్యదర్శి చామంతి డిపిఎం సుధాకర్, డిస్టిక్ సూపర్వైజర్ సంపత్, మరియు జలీల్, ఇనాయత్, ఎం కృష్ణ, ఇరుగు మధు, గోవర్ధన్ గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.